నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
శుక్రవారం 21 మార్చి 2025 పేజీలు 8






3 లో...

## ముస్లింల సంక్షేమానికి కూటమి పెద్దపీట

ఒంగోలులో షాదీఖానా నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు

నిరుద్యోగ ముస్లీం యువత ఉపాధి కల్పనకు కృషి

టిడిపి కార్యాలయంలో జరిగిన 'ఇఫ్తార్ విందు'లో ఎమ్మెల్యే దామచర్ల

మత పెద్దలు, ముస్లీం కూటమి నేతలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు

# మాట తప్పని సీఎం చంద్రన్న

- ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ వర్గీకరణ
- మూడు గ్రూపులుగా విభజించాలని కమిషన్ ప్రతిపాదన
- అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు సభ్యులు ఏకగ్రీవ ఆమోదం
- అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- ఎన్నడూలేని విధంగా సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి
- అసెంబ్లీలో రాష్ట్ర మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి

సూర్యప్రతినిధి, ఒంగోలు

సమాజంలోని అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలన్నదే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి అన్నారు. గురువారం శాసనసభలో ఎస్సీ వర్గీకరణ అంశంపై మంత్రి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీ వర్గీకరణ, దీనికోసం ఏక సభ్య కమిషన్ నియమించాం. ఈ కమిషన్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో పర్యటించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. 59 ఎస్సి కులాలను మూడు గ్రూపులుగా విభజించాలని కమిషన్ ప్రతిపాదించింది. మెదటి గ్రూప్‌లో రెల్లి, అనుబంధ కులాలు, రెండో గ్రూప్‌లో మాదిగ, అనుబంధ కులాలు, మూడో గ్రూప్‌లో మాల, అనుబంధ కులాలుగా విభజించింది. ఇందులో మొదటి గ్రూపునకు ఒక శాతం, రెండో గ్రూపునకు 6.5 శాతం, మూడో గ్రూపునకు 7.5 శాతం రిజర్వేషన్ కల్పించాలని కమిషన్ ప్రతిపాదించింది. జిల్లాల వారీగా



వర్గీకరణ చేయాలని పలువురు సభ్యులు కోరారు. కొత్త జిల్లాల నేపథ్యంలో జనాభా లెక్కలు సరిగా లేనందున భవిష్యత్తులో జనాభా లెక్కలు జరిగిన తర్వాత జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలని కమిషన్ సూచించిందని, సభ్యులందరూ ఈ ప్రతిపాదనను ఆమోదించాలని కోరారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం అన్న ఎన్టీఆర్ పాటుపడ్డారని గుర్తు చేశారు. ఎస్సీ, ఎస్టీలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఎన్టీఆర్ గురుకుల పాఠశాలలు స్థాపించారన్నారు. నాడు అంటరానితనం నిర్మూలించేందుకు జస్టిస్ పున్నయ్య కమిషన్ వేసి ఆ సిఫారసులు అమలు చేసిన ఘనత చంద్రబాబు నాయుడుదేనన్నారు. నాడు టిడిపి ప్రభుత్వం రాజధానిలో 120 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు స్థలం కేటాయించి పనులు ప్రారంభించిందని, కానీ చంద్రబాబుకు మంచి పేరు వస్తుందన్న అక్కసుతో తరువాత అధికారంలోకి వచ్చిన జగన్ దాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. ఎస్సీల ఇంటి నిర్మాణానికి అదనంగా కూటమి ప్రభుత్వం రూ.50 వేలు అందిస్తోందన్నారు. ఎస్సీ కాలనీల్లో సిమెంట్ రోడ్లు, పలు అభివృద్ధి కార్యక్రమాలు టీడీపీ ప్రభుత్వంలో జరిగినవే తప్ప గత ఐదేళ్ల వైసీపీ పాలనలో జగన్ ఎస్సీలకు చేసిందేమీ లేదన్నారు. సబ్ ప్లాన్ నిధులను సైతం జగన్ దారి మళ్లించారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక చరిత్రలో ఎన్నడు లేని విధంగా రూ. 143 కోట్లతో హాస్టల్లలో మరమ్మతులు చేస్తున్నామని, తల్లిదండ్రులు లేని విద్యార్థుల కోసం వేసవికాలంలో

మిగతా 3లో

## జిల్లా అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయండి: కలెక్టర్

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాను అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కలెక్టర్ల కాన్ఫరెన్స్ నేపథ్యంలో తయారు చేయవలసిన ప్రగతి నివేదికలపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాను వ్యవసాయ అనుబంధ రంగాలలో, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధి చెందే దిశగా ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి అనుకూలమైన వాతావరణం ఉందని సుదీర్ఘమైన 103 కిలోమీటర్ల సముద్ర తీరం ఉందని దానికి అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు. జిల్లాలో మత్స్య సంపదకు ఆక్వా సంపదకు అన్ని వనరులు ఉన్నాయని పరిశ్రమలు స్థాపించడానికి ప్రతిపాదనలు తయారు చేయాలని చెప్పారు. జిల్లాలో కృష్ణా నది పరివాహక ప్రాంతంలో వరదలు రాకుండా కరకట్ట అభివృద్ధి చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. కృష్ణ పశ్చిమ డెల్టా కాలువల మరమ్మతులు చేపట్టడానికి అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులు ఆదేశించారు. జిల్లాలో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సురక్షిత త్రాగునీరు అందించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాస రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, జిల్లా గ్రామీణ నీటి సరఫరా శాఖ ఎస్ఇ అనంతరాజు, గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.వెంకటేశ్వరరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి, జిల్లా అటవీశాఖ అధికారి భీమయ్య, జిల్లా మత్స్యశాఖ అధికారి కృష్ణకిషోర్ తదితరులు పాల్గొన్నారు.




## రైలు రవాణా సేవలు ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే, కలెక్టర్‌లు




4 లో...

## జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

3 లో...





## గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: ఎన్టీఆర్ గృహ నిర్మాణ పథకం కింద భట్టిప్రోలు గ్రామంలో గృహాలు నిర్మించుకొనుటకు దరఖాస్తు చేసిన అర్జీదారులతో స్థానిక శ్రీ వాసవి దేవస్థానం నందు లబ్ది దారులతో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా మాట్లాడుతూ పేద ప్రజలకు చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అందు కుంటూ రానున్న కాలంలో వేమూరు శాసనసభ్యులు నక్కా ఆనందబాబుకు,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికి తమ మద్దతు,అండదండలు అందించాలని కోరుతూ 64 మంది గృహ నిర్మాణ అర్జీదారులకు అవగాహన కల్పించారు.సమావేశంలో మండల ప్రజా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు యడ్ల జయశీలరావు,తెలుగుదేశం పార్టీ నాయకులు కుంచే వెంకటేశ్వరరావు,డొక్కు శ్రీనివాసరావు,ఆదిన బసవ పునయ్య,కొలుసు పోతురాజు,ఉక్కడాల ఆనంద్, వేల్పూర్ నాగేశ్వరరావు,రుస్తుం వలీబేగ్, కొన్నిపాటి లోకానంద్, ఆదిన తాండవ కృష్ణ, యార్లగడ్డపాండు రంగారావు,కొమరాబత్తని వెంకయ్య,నర్రా గోపి, పున్నారావు,తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఆకస్మిక తనిఖీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఆరోగ్యశ్రీ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ డా.ప్రవీణ్ 104 డిస్ట్రిక్ట్ మేనేజర్ నాగేశ్వర్రావు ఆకస్మిక తనికి చేసారు,ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సేవల గరించి అడిగి తెలుసుకున్నారు. పరికరాల పనితీరు, మందులని పరిశీలించారు.

## ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తాం: వరికూటి



కొల్లూరు, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యలపై కొల్లూరు తహశీల్దార్ను వేమూరు వైసీపీ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు గురువారం కలిశారు. లంక గ్రామాల్లో వరదలకు మునిగిపోయిన గృహాలకు, పంట పొలాలకు ఇంకా నష్టపరిహారం అందలేదని తహశీల్దార్ దృష్టికి తీసుకువెళ్లారు. అధికార పార్టీ నాయకుల అండదండలతో ఇసుకను తరలిస్తున్నారని విమర్శించారు.

## గిరిజన మహిళకు మెరుగైన వైద్యం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల పరిధిలోని చింతల గ్రామం నందు శ్వేత నాగు గిరిజన అనే మహిళకు అధిక రక్తహీనతతో బాధపడుతుంది. నిన్న జరిగిన డిఎంహెచ్ఓ తనిఖీలో భాగంగా వారి ఆదేశాల మేరకు ఆ మహిళను గురువారం డిస్టిక్ హాస్పిటల్ మార్కాపురం నందు ఐటీడీఏ పరిధిలోని సీనియర్ వైద్యులు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల వైద్య సిబ్బంది ఎస్.శ్రీనివాసులు, ఏ.భరత్ భూషణ్ మహిళలకు రక్తం ఎక్కించడం జరిగినది. సహకరించినటువంటి డియంహెచ్ఓ, సీనియర్ వైద్యులు డాక్టర్ ఎం.శ్రీనివాసరావు, డిస్టిక్ హాస్పిటల్ వైద్య అధికారులకు, వైద్య సిబ్బందికి అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతల వైద్య సిబ్బందికి మహిళ తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయంతో భూమి ఆరోగ్యం: ఏవో ఫరూక్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్ : ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పంటలు సాగు చేస్తే భూమి ఆరోగ్యంతో పాటు, ఆ పంటలు తిన్న వారు ఆరోగ్యంగా ఉంటారని రోగాలను అరికట్టవచ్చని వ్యవసాయ అధికారి ఎండి. ఫరూక్ అన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ ప్రకృతి వ్యవసాయ భాగము ఆధ్వర్యంలో వ్యవసాయ, ఉద్యాన, వెలుగు సిబ్బందితో ఖరీఫ్ యాక్షన్ ప్లాన్‌పై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ మండలంలోని ప్రకృతి వ్యవసాయ గ్రామాల్లో రైతులు తమకున్న మొత్తం పొలంలో పిఎం డిఎస్ వేయాలని, తప్పకుండా ఒక ఎకరంలో ప్రకృతి వ్యవసాయం సాగు చేయాలని, రైతులు ఏకపంట వేయకుండా పలు పంటలు వేయడం వల్ల అధిక లాభం పొందవచ్చని, పలు పంటల వలన భూమి లో తేమ శాతం ఎక్కువగా ఉంటుంది అన్నారు. ప్రతి మహిళ



ఇంటి వద్ద స్థలంలో కూరగాయల సాగు చేసుకుని ఇంటి ఖర్చులు తగ్గించుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ శాఖ మాస్టర్ ట్రైనర్ జె.ప్రభాకర్, వెలుగు ఏపిఎం యం.హనుమంతరావు, సిసి కోటేశ్వరమ్మ, విఏఏలు, వివోఏలు, అంగన్వాడీలు, ఎఫ్‌పిఓలు, ప్రకృతి వ్యవసాయ శాఖ యూనిట్ ఇన్చార్జిలు మేదరమెట్ల వేణుగోపాల్, మాలెంపాటి కోటయ్య, దొద్దాల యోగేశ్వరమ్మ, ఐసిఆర్పీలు, రైతులు పాల్గొన్నారు.

# చేనేతలకు ఉచిత విద్యుత్తు హర్షణీయం: గొట్టుముక్కల

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: చేనేతలకు ఎన్నికల సందర్భంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన ఉచిత విద్యుత్తు హామీని అమలు చేయడాన్ని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ హర్షం వ్యక్తం చేశారు.గురువారం స్థానిక చేనేత కార్మిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాలాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 17న రాష్ట్ర మంత్రివర్గంలో చేనేతలకు ఉచిత విద్యుత్తు ఆమోదింప చేయటానికి నిర్ణయం తీసుకోవడం హర్షించదగ్గ విషయమ న్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలలో భాగంగా చేనేత కార్మికులకు 200 యూనిట్లు,పవర్ లూమ్ కార్మికులకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్తును అమలు చేయటాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఉచిత విద్యుత్తు ఆమోదించడం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం తరపున



ధన్యవాదాలు తెలియజేశారు. ఉచిత విద్యుత్ జీవో వారం పది రోజుల్లో రానున్న సందర్భంగా జౌళిశాఖ కార్యాలయ అధికారులు రాష్ట్రవ్యాప్తంగా డేటా సమకూర్చుకొని చేనేత కేంద్రాలలో ఎంక్వైరీ చేయించడం ప్రారంభించారని ఆయన అన్నారు. ఈసమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామ కోటేశ్వరరావు,చేనేత నాయకులు కె.వీరమోహన రావు,కౌతరపు పార్ధసారధి,ఎఐటియుసి నాయకులు బండారు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 97.30 లక్షల గ్రాంట్ మంజూరు:తూనుగుంట్ల

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామపంచాయతీ రక్షిత మంచినీటి సరఫరా పథకానికి,అవసరమైన అభివృద్ధి పనులు చేయు నిమిత్తం రూ.97.30 లక్షల గ్రాంట్ జల్ జీవన్ మిషన్ నుండి మంజూరు అయినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా తెలిపారు. గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అయన విలేకరులతో మాట్లాడుతూ భట్టిప్రోలు గ్రామంలోని రక్షిత మంచినీటి సరఫరా పథకం అభివృద్ధి నిమిత్తం అవసరమైన కొన్ని పనులు చేయుటకు గాను స్థానిక శాసనసభ్యులు,మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు గారి సిఫార్సు మేరకు రాష్ట్ర ప్రభుత్వం



జి.వో.యం యస్ నం.17,ఫిబ్రవరి 28 ద్వారా నిధులు మంజూరు చేసిన ఓట్లు తెలిపారు.గ్రామంలో అవసరమైన అదనపు బోర్లు,పంపు హౌస్ లు,పైపులైను పనులు ఏర్పా టు చేయుటకు ఈ నిధులు విని యోగించనున్నట్లు సాయిబాబా తెలిపారు. త్వరలో గ్రామీణ నీటి సరఫరా విభాగ అధికారులు టెండర్లు పిలిచి ఈ మేరకు పనులను ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.నిధులు మంజూరు చేసిన శాసనస భ్యులు ఆనంద్ బాబు గారికి,కూటమి ప్రభుత్వానికి, గ్రామీణ నీటి సరఫరా విభాగ అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# రేషన్ డీలర్ల వద్ద ఈకేవైసీ చేయించుకోవాలి

చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేషన్ కార్డుదారులు మీ రేషన్ డీలర్ వద్ద ఈ కేవైసీ చేయించుకోవాలి అని తహసిల్దార్ సిహెచ్ పద్మావతి అన్నారు. గురువారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసిల్దార్ పద్మావతి, సి ఎస్ డి టి ఓంకార్ అధ్యక్షతన మండల రేషన్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తాహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని రేషన్ డీలర్లు మీకు ఇచ్చిన లిస్టులో ఉన్న కార్డు దారుల వద్దకు వెళ్లి ఈకేవైసీ చేయించాలి అని ఆమె అన్నారు. అలాగే సి ఎస్ డి టి ఓంకార్ మాట్లాడుతూ ఈనెల 28వ తేదీ లోపు ఈ కేవైసీ పూర్తి చేయాలి అలా పూర్తి చేయని రేషన్ షాపులు రేషన్ కార్డులు తో పాటు అలాట్మెంట్ తగ్గుతుంది అని ఆయన అన్నారు. ఐదు సంవత్సరాల చిన్న పిల్లలు ఉంటే



వెంటనే వారిని గుర్తించి అధికారులకు తెలియపరచాలని అన్నారు. కావున మీకు ఇచ్చిన లిస్టు ప్రకారం ప్రతి రేషన్ డీలర్ ఈ కేవైసీ తప్పనిసరిగా చేయాలి అని ఆయన డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల రేషన్ డీలర్స్ అధ్యక్షులు నాగుల పున్నారావు, జిల్లా అధ్యక్షులు టి రవిచంద్ర రెడ్డి, చందు గంగా రత్తయ్య, వైరజిని మండల రేషన్ డీలర్స్ పాల్గొన్నారు.

# డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులను సన్మానించిన టిడిపి నేతలు

దర్శి, మేజర్‌న్యూస్: డాక్టర్స్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వరరావును దర్శి టిడిపి నేతలు సన్మానించారు. నరసరావుపేటలో రాష్ట్ర డాక్టర్స్ సెల్ ఉపాధ్యక్షులు డాక్టర్ కడియాల వెంకటేశ్వర రావుని మర్యాద పూర్వకంగా టిడిపి నాయకులు దారం సుబ్బారావు కలిశారు. దర్శి ఏఎంసి చైర్మన్‌గా దారం నాగ వేణిని ప్రకటించినందుకు కృతజ్ఞతలు తెలియ జేశారు. కడియాల వెంకటేశ్వర రావుని దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి నియోజకవర్గ ఐ టిడిపి కన్వి



నర్ యస్.వి.రామయ్య, టిడిపి నాయకులు కర్నా శ్రీను, నారపుశెట్టి శ్రీరామ్ తదితరులు కలసి సన్మానించారు.



## నవోదయం 2.0 ర్యాలీ

బాపట్ల, మేజర్‌న్యూస్: నవోదయం 2.0 కార్యాచరణలో భాగంగా ఒంగోలు అసిస్టెంట్ కమీషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ కె.విజయ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ కార్యాలయంలో బాపట్ల పట్టణ బెల్లం వ్యాపారస్తులతో సమావేశం నిర్వహించి నాటు సారా తయారీకి ఉపయోగించే విధంగా బెల్లం అమ్మకాలు చెయ్యొద్దని నాటు సారా తయారీ అనుమానితులు గురించిన వివరాలు తెలపాలని కోరారు. నాటు సారా తయారీకి ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బెల్లం వ్యాపారస్తులతో కలిసి బాపట్ల పట్టణంలో నాటు సార వ్యతిరేక నినాదాలతో ర్యాలీ నిర్వహించారు.ఈ సమావేశంలో బాపట్ల జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి జి. దేవదత్తో, ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరిండెంట్ బి. వెంకటేశ్వర్లు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పి. గీతిక, సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం ఒంగోలు అసిస్టెంట్ కమీషనర్, ప్రొహిబిషన్, ఎక్సైజ్ నేతృత్వంలో నాటు సారా నిర్మూలనకు సంబంధించిన అవగాహన కార్యక్రమం నిర్వహించారు.

## మోడల్ స్కూల్ ఏర్పాటు ద్వారా విద్యార్థులకు గుణాత్మక విద్య: ఎంపిడివో



అద్దంకి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నూతన విద్యావిధానం అమలు పరిచేందుకు పాఠశాల నిర్వహణ కమిటీ, ఉపాధ్యాయులు సహకరించాలని ఎంపీడీవో బి సింగయ్య అన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం వద్ద గురువారం ఎంఈవో బి.సుధాకరరావు నేతృత్వంలో ప్రధానోపాధ్యాయులు, నిర్వహణ కమిటీ సభ్యులతో ఆయన సమావేశమయ్యారు. మోడల్ స్కూల్ ఏర్పాటు ద్వారా గుణాత్మకవిద్య అందించేం దుకు ఒక్కో సబ్జెక్టుకు ఒక్కోఉపాధ్యాయులను నియమిస్తుందన్నారు. తద్వారా కార్పోరేట్ విద్యకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోనూ మెరుగైన విద్య అందుతుందన్నారు. అయితే అద్దంకి. మండలంలో ఎనిమిది పాఠశాలల నిర్వహణ కమిటీలు ఈ విధానా నికి సహకరించడం లేదని, దీన్ని అందరూ అర్థం చేసుకో వాలన్నారు. అపోహలు వీడి, పాఠశాల అభివృ ద్ధిని కాంక్షించేలా నిర్ణయం తీసుకోవాలన్నారు. దీనివలన కలిగే ప్రయోజనాలను విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించి, తగు నిర్ణయం తీసుకోవాలని సూచించారు.

## విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత ప్రవేశాల దరఖాస్తులు

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రకాశం జిల్లా కనిగిరిలో బ్రహ్మశ్రీ ఆకుమల్ల విశ్వరూపాచార్య గురువు ఆధ్వర్యంలో 2011 సంవత్సరం నుండి నిర్వహిస్తున్న శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి వేద సంస్కృత పాఠశాలలో విశ్వబ్రాహ్మణ విద్యార్థులకు ఉచిత ప్రవేశాల కొరకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా ఉమ్మడి ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తెలిపారు. వాస్తు జ్యోతిష్యం, పంచాంగ పరిజ్ఞానం, ముహూర్త భాగం, మను సూత్ర ప్రయోగం, సంస్కృతం పౌరోహితం కోర్సులకు మూడు సంవత్సరాల కాల పరిమితి లో ఉచిత భోజన, వసతి సౌకర్యం ఏర్పాటు చేసి, ఈ కోర్సు నేర్పబడునన్నారు. కావున రాష్ట్రవ్యాప్తంగా 12 సంవత్సర నుండి 16 సంవత్సరాల లోపు ఉన్న విశ్వబ్రాహ్మణ విద్యార్థులు చదవడం, రాయడం వచ్చిన వారందరూ ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. పూర్తి వివరాలకు బ్రహ్మశ్రీ ఆకుమల్ల విశ్వరూపాచారి గురువు, వీరబ్రహ్మేంద్రస్వామి వేద సంస్కృత పాఠశాల ప్రధానోపాధ్యాయులు.9542920400.

# జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి

- వెలుగొండ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయాలి
- 'ప్రజా చైతన్య యాత్ర'ల సమస్యలు సత్వరం పరిష్కరించాలి
- కలెక్టరేట్ వద్ద సిపిఎం ధర్నాలో నేతలు డిమాండ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : వెనుకబడిన జిల్లాగా గుర్తించిన ప్రకాశం జిల్లా సమగ్ర అభివృద్ధికి పదివేల కోట్లు నిధులు కేటాయించాలని, వెలుగొండ ప్రాజెక్టును సత్వరం పూర్తి చేయాలని జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ప్రకాశం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జి రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం దశాబ్దకాలం అనేక ఉద్యమాలు, జైలుశిక్షల ఫలితంగా వెనుకబడిన జిల్లాగా ప్రకటించిన కేంద్రం, జిల్లా వెనుకబాటుతనాన్ని రూపుమాపే దిశగా నిధులు కేటాయించలేదని, పాలకవర్గాలు సైతం జిల్లా అభివృద్ధిని విస్మరించారని, పలువురు వక్తలు దుయ్యబట్టారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే నిధులు కేటాయించాలని, దామాషా ప్రకారం నిధులు రాబట్టేందుకు ప్రజాప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని, ప్రజాభివృద్ధిని విస్మరిస్తే ప్రజా ఉద్యమం తప్పదని పార్టీ నేతలు తీవ్రంగా హెచ్చరించారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పూనాటి ఆంజనేయులు మాట్లాడుతూ ప్రకాశం జిల్లాలో గ్రానైట్, ఆక్వా, పొగాకు వంటి వనరుల ద్వారా ప్రభుత్వ ఖజానాకు ఏటా 20 వేల కోట్లు జమ అవుతున్నాయని, జిల్లా ప్రజానీకానీకానికి చెందిన ఈ సంపదలో జిల్లా వాటాగా రూ పదివేల కోట్లు ఒకే విడత ప్యాకేజీగా అందిస్తే జిల్లాలో వెలుగొండ, సంగమేశ్వరం, పాలేటిపాడు, గుండ్లకమ్మ వంటి సాగునీటి ప్రాజెక్టులు పూర్తయి వ్యవసాయం అభివృద్ధి చెందటంతోపాటు, తాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని పేర్కొన్నారు. దీంతోపాటు పారిశ్రామికంగా అభివృద్ధి పొంది జిల్లా అన్నింటా ప్రగతిని సాధిస్తుందన్నారు. విద్యారంగంలోనూ ఉపాధి అవకాశాలలోను, అటు పారిశ్రామికంగానూ అన్నింటా వెనుకబడిన ప్రకాశం జిల్లా బీపీ,షుగర్ వంటి వ్యాధుల్లో అగ్రభాగాన ఉన్న అంశాన్ని సందర్భంగా గుర్తు చేశారు.కారణం ఉపాధి హక్కు అవకాశాలు కరువై మానసిక ఒత్తిడికి గురైన ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారని విశ్లేషించారు. కార్యదర్శివర్గ సభ్యులు కంకణాల ఆంజనేయులు మాట్లాడుతూ ప్రజల పక్షం వహించవలసిన జిల్లా ప్రజాప్రతినిధులు తమ స్వార్థ ప్రయోజనాలకు, వ్యక్తిగత ప్రయోజనాలకు కృషి చేస్తున్నారు. తప్ప జిల్లా అభివృద్ధిని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. అనంతరం సీనియర్ నాయకులు పెంట్యాల హనుమంతరావు, జిల్లా కమిటీ సభ్యులు పి వెంకటరావు, కెజి మస్తాన్, కంకణాల రమాదేవి, పెంట్యాల కల్పన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జుజ్జూరు జయంతి బాబు, కాలం సుబ్బారావు, వి. బాలకోటయ్య, బంకా సుబ్బారావు, వెల్లంపల్లి ఆంజనేయులు, టంగుటూరు రాము, ఉబ్బ ఆదిలక్ష్మి, పల్లాపల్లి ఆంజనేయులు, కిలారి పెద్దబ్బాయి, టి. శ్రీకాంత్, ఎస్ స్వామి రెడ్డి, నెరుసుల వెంకటేశ్వర్లు, వి.మోజస్, తంబి శ్రీనివాసులు, టి. మహేష్, కెఎఫ్ బాబు,యస్. డి. హుస్సేన్, కంకణాల వెంకటేశ్వర్లు, ఎస్‌కె అమీర్ ఉబ్బ వెంకటేశ్వర్లు, దామా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.







# ముస్లింల సంక్షేమానికి కూటమి పెద్దపీట

ఒంగోలులో షాదీఖానా నిర్మాణం, స్మశాన వాటికల అభివృద్ధికి చర్యలు

నిరుద్యోగ ముస్లీం యువత ఉపాధి కల్పనకు కృషి

టిడిపి కార్యాలయంలో జరిగిన 'ఇఫ్తార్ విందు'లో ఎమ్మెల్యే దామచర్ల

మత పెద్దలు, ముస్లీం కూటమి నేతలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ముస్లీంల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఆ దిశగానే అన్నీ రంగాల్లో ముస్లీం సమాజానికి ప్రాధాన్యత ఇస్తుందని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ అన్నారు. ఒంగోలులోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో గురువారం సాయంత్రం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. టిడిపిలోని ముస్లీం నేతలు, జనసేన, బిజేపిలో ముస్లీం నేతలు, కార్యకర్తలు అత్యదిక సంఖ్యలో హాజరైయ్యారు. విచ్చేసిన ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ మత పెద్దల సూచనలతో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. అనంతరం ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ముస్లీం సమాజానికి ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ మీరంతా కష్టపడి గెలిపించునందుకు కృతజ్ఞతలు, మీకు ఏటువంటి అవసరం వున్న నేను మీకు ఏప్పుడు అందుబాటులో వుంటానని తెలిపారు. గత టీడీపీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం గురించి వివరిస్తూ ఒంగోలు నగరంలో 1.50 కోట్లతో షాదీఖానా నిర్మాణం, ముస్లింల స్మశానవాటికలు అభివృద్ధి పరచడం, 750 ముస్లింల యువతకు 7 .50 కోట్లతో వ్యక్తిగత రుణాలు మంజూరు చేపించి ఇవ్వడం, పేద మహిళలకు రంజాన్ తోఫ్,కుట్టు మిషన్లు ఇవ్వడం జరిగినది తెలియజేశారు. ఇఫ్తార్ విందులో ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన అధ్యక్షులు షేక్ రియాజ్, టిడిపి ముస్లీం నేతలు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చెరువులో పడి వికతజీవులైన అన్నదమ్ములు



కురిచేడు, మేజర్‌న్యూస్: అల్లారుముద్దుగా ఆడుతూ పాడుతూ చదువుకుంటూ ఎప్పుడు ఇంటి వద్దనే ఉంటూ తల్లిదండ్రులను ఆనంద మయంలో ఉంచే ఇద్దరు అన్నదమ్ములు గురు వారం వికతజీవులుగా కనిపించటం ఆ కుటుం బాన్ని శోకసంద్రంలో నింపిన ఘటన కురిచేడు పడమట మాలపల్లిలో చోటు చేసుకుంది. పడమట మాలపల్లె కు చెందిన బత్తుల నర్సింహారావు కల్పన దంపతులు కూలీపని చేసుకున ఇద్దరు బిడ్డలని అల్లారు ముద్దుగా పెంచుకుంటూ చదివించుకుంటూ వారిని చూసి కష్టాన్ని కూడా ఇష్టంగా జీవితాన్ని గడుపుతున్నారు. గురువారం ఇద్దరు చెరువు లో పడి చనిపోయారు. పెద్ద పిల్లోడు బత్తుల అభిషేక్ (10) నాలుగో తరగతి చదువు తుండగా చిన్నవాడు బత్తులపాల్(8) మూడో తరగతి చదువుతున్నారు. గురువారం సాయంత్రం బహిర్భూమి నిమిత్తం చెరువు దగ్గరికి వెళ్లి ప్రమాదవశాత్తూ చిన్నోడు చెరువులో పడగా రక్షించబోయిన పెద్దోడు ఇద్దరూ నీటిలో పడి మృతి చెందారు. విషయం తెలుసుకొని వెళ్లేసరికి విగతజీవులుగా పడి ఉన్నారు. వారిని చూసిన గ్రామస్తులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

# 22, 23 తేదీల్లో మెరైన్ పోలీసుల వాలీబాల్ పోటీలు

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రామాయ పట్నం సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ వారి ఆధ్వర్యంలో మత్స్యకార గ్రామాల వారి సహకారంతో ఈనెల 22, 23 రెండు రోజులు వాలీ బాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు మెరైన్ సీఐ శివన్నారాయణ గురువారం తెలిపారు. ఈ టోర్నమెంట్ లో రామాయపట్నం సిఎస్ పిఎస్ పరిధిలోని 27 గ్రామాలు పాల్గొంటాయని, ఈ పోటీల్లో పాల్గొనే వారికి మొదటి బహుమతి రూ.15వేలు, రెండవ బహుమతి రూ.12వేలు, మూడవ బహుమతి రూ.8వేలు, నాల్గవ బహుమతి రూ.5వేలు నగదుతోపాటు షీల్డ్ కప్స్ అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మెరైన్ డి.ఐ.జి గోపీనాథ్ జెట్టి, అడిషనల్ ఎస్పీ జిబిఆర్ మధుసూదన్‌రావు పర్యవేక్షణలో నిర్వ హిస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మాటతప్పని సీఎం చంద్రన్న

**మొదటి పేజీ తరువాయి** అనురాగం పేరుతో హాస్టల్లోనే వసతి కల్పిస్తున్నట్టు తెలిపారు. విద్యార్థుల్లో అత్యవసర వైద్య సహాయం కోసం సాంత్వన పథకాన్ని తీసుకువస్తామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో రాష్ట్రంలో కొత్తగా 30 ఎస్సీ హాస్టళ్లు నిర్మిస్తున్నామని, వీటికి సీఎం చంద్రబాబు నాయుడు ఈ నెలలోనే శంకుస్థాపన చేయనున్నట్టు తెలిపారు. ఎస్సి కార్పొరేషన్‌కి రూ. 341 కోట్లు కేటాయించామని, దీని ద్వారా 20 వేల మందికి లబ్ధి చేకూరుందని, లిడ్ క్యాప్ ద్వారా చర్మకారులను ప్రోత్సహిస్తామన్నారు. పి4తో ద్వారా ఎస్సీలకే మేలు జరుగుతుందని మంత్రి డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి తెలియజేశారు.

# కనిగిరిలో తాగునీటి సమస్యను పరిష్కరించాలి

వెలిగొండను పూర్తి చేసి పశ్చిమ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలి

బిసివై జిల్లా నాయకులు నర్రావుల శ్రీనివాస్ యాదవ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పశ్చిమ ప్రాంత అభివృద్ధిపై వివక్షను వీడి కనిగిరిలో తాగునీటి సమస్య పరిష్కరించాలని బిసివై పార్టీ ప్రకాశం జిల్లా నాయకులు నర్రావుల శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందు యువగళం పాదయాత్ర లో నారా లోకేష్ కనిగిరి ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని చెప్పిన మాటను నిలబెట్టుకోవాలన్నారు. ఫ్లోరిన్ నీళ్ళతో పిసి పల్లిలో కిడ్నీ సమస్యతో బాధపడు తున్నారు. వెలిగొండ ప్రాజెక్టు త్వరగా పూర్తి అయితే పశ్చిమ ప్రాంతంలో తాగు నీటి కష్టాలు తీరుతాయని, ఫ్లోరిన్ సమస్య ఉండదన్నారు. బడ్జెట్‌లో ఈ ప్రాంత అభివృద్ధికి నిధులు ఏమి కేటాయించలేదన్నారు. కని గిరి పట్టణ ప్రజలకు మంచినీటి శాశ్వత పరిష్కారం కోసం 2019లో టీడీపీ ప్రభుత్వం 136 కోట్లు అంచనాతో మంచినీటి పథకం మంజూరు చేశారు. కనిగిరి పెద్ద చెరువు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్‌గా మర్చి రామతిర్థం నుంచి పైప్ లైన్స్ ద్వారా మూడు ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి ఇంటింటికి నీరు అందించే ప్రాజెక్ట్ ఇది కానీ శంకుస్థాపన చేసి కేవలం 10 శాతం పనులు మాత్రమే చేశారన్నారు. జిల్లాకు 10 వేల కోట్లు కేటాయించి వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి జిల్లాను అభివృద్ధి పదంలో నడిపించాలని కోరారు. లేదంటే ప్రజలను సమీకరించి ప్రభుత్వ తీరుపై ఉద్యమిస్తామని హచ్చరించారు. ఈ కారిక్రమంలో అంగిరేకుల కోటయ్య, ఇనుముక్కల ప్రదీప్, అచ్చుతా ప్రతాప్, గాళ్ళం నాగేశ్వరరావ్, తోక వేరయ్య, హరి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## జాబ్ మేళా ద్వారా 21 మందికి ఉద్యోగాలు

అద్దంకి, మేజర్‌న్యూస్: సింగరకొండ ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల వద్ద గురువారం జరిగిన జాబ్ మేళా ద్వారా 21 మందికి ఉద్యోగ అవకాశాలు దక్కాయి. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మరియు ప్రభుత్వ పాలటెక్నిక్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన అమరరాజా , హెచ్. డి . యఫ్ సి బ్యాంక్ , ఐ ఆర్ ఎస్ టి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు హాజరవడం జరిగింది. ఈ కంపెనీలకు (39) మంది హాజరుకాగా వారిలో 21 మంది కంపెనీలకు ఎంపిక అవడం జరిగిందని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి పి. ప్రణయ్ ,కళాశాల ప్రిన్సిపాల్ లాజరేస్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ లాజరేస్ బాబు మాట్లాడుతూ నైపుణ్యాభివృద్ధి సంస్థ నిర్వహించే జాబ్ మేళాలను మరియు శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని, అదే విధంగా హాజరైన యువత అందరూ వారి వారి విద్యార్హత మరియు వారి అనుభవాన్ని బట్టి ఉద్యోగాలు పొంది మంచి అత్యుత్తమైన స్థానాలు పొందాలని ఇటువంటి జాబ్ మేళాలను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ,జిల్లా ప్లేస్మెంట్ అధికారి శ్రీనివాస్ , స్కిల్ హబ్ కోఆర్డినేటర్ గోపినాద్ మరియు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రైలు రవాణా సేవ ప్రారంభించిన కలెక్టర్, ఎమ్మెల్యే

బాపట్ల, మేజర్‌న్యూస్: జిల్లాకు రైల్వే రేక్ పాయింట్ రావడం వల్ల ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం బాపట్ల రైల్వే స్టేషన్ లో రైల్వే రేక్ లోడింగ్, అన్ లోడింగ్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాకు కొత్త రైల్వే రేక్ రావడంతో జిల్లా రూపురేఖలు మారతాయని అన్నారు. బాపట్ల జిల్లాలో ఇప్పటికి విద్యాసం స్థలు, టూరిజం ప్రాంతాలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు. బాపట్ల జిల్లాకు రోడ్డు మార్గం, రైల్వే మార్గాలు అనుసంధానంగా ఉన్నాయని అన్నారు. గతంలో చీరాల నుండి సరుకుల రవాణా కొరకు రైల్వే రేక్ వచ్చేదని ఇక నుండి బాపట్ల జిల్లాలోనే గూడ్స్ రైలు ద్వారా ధాన్యం, ఇతర సరుకులు ఎగుమతులు, దిగుమతులు



అవుతాయని అన్నారు. బాపట్ల జిల్లాకు కొత్త రైల్వే రేక్ రావడం వల్ల రవాణా ఖర్చులు ప్రజలకు తగ్గుతాయని అన్నారు. బాపట్ల జిల్లా వ్యవసాయ ఆధారిత జిల్లా అని ఇక్కడ ప్రజలందరూ కూడా 80 శాతం మంది వ్యవసాయం మీద ఆధారపడి ఉంటారని, ప్రజలకు ఇది ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనస భ్యులు వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ బాపట్ల జిల్లాలో వ్యవసాయ ఆధారిత పంటలు ఎక్కువగా ఉన్నాయని, ఇక్కడ నుండి ఎగుమతులు దిగుమతులు చేసుకోవడానికి రైల్వే రేక్ ఎంతో ఉపయోగ పడుతుందని అన్నారు. గూడ్స్ రేక్ ల ద్వారా ఇతర ప్రాంతాల నుండి నిత్యాసరవస్తువులు, ఎరువులు ఎగుమతులు, దిగుమతులు చేసుకోవచ్చని చెప్పారు. గూడ్స్ రైళ్లు ఆగటం వల్ల రైతులకు రవాణా ఖర్చులు తగ్గుతాయని చెప్పారు. బాపట్ల జిల్లా పర్యాటక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందని అన్నారు. బాపట్ల జిల్లాకు పర్యాటకులు ఎక్కువ శాతం వచ్చే విధంగా వందే భారత్ రైలు నిలుపుదల చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి. గ్లోరియా, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, బాపట్ల రైల్వే స్టేషన్ మాస్టర్ కాజోడ్ మాల్ మీనా, బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అధారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, గొల్లపల్లి శ్రీనివాస రావు, శివరాం ప్రసాద్ పాల్గొన్నారు.

## పేస్ విద్యార్థి ప్రాజెక్టుకు యూనివర్సిటీ ప్రథమ బహుమతి

టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ విద్యార్థి డి.రాజేంద్రకు జేఎన్టీయూ కాకినాడ యూనివర్సిటీ ప్రాజెక్ట్ ఎక్స్పో విభాగంలో ప్రథమ బహుమతిని బహుకరించింది. ఈనెల 14, 15వ తేదీన యూనివర్సిటీ ప్రాంగణంలో జరిగిన ప్రాజెక్ట్ ఎక్స్పోలో రాష్ట్రానికి చెందిన పలు కళాశాలల నుండి విచ్చేసిన విద్యార్థులు వారి ప్రాజెక్టులను ప్రజెంట్ చేయగా వాటిలో పేస్ కళాశాల విద్యార్థి రూపొందించిన ప్రాజెక్టు స్వస్తి ఇండియా టాటాకు ప్రథమ బహుమతి సాధించడం జరిగింది. ఈ ప్రాజెక్టు వల్ల ప్రజలకు వైద్యశాలలకు మధ్య ఉండేటువంటి సంబంధాన్ని మరింత సులభతరం చేయడానికి అదే విధంగా ప్రజలకు ఏదైనా వైద్య సహాయం అవసరం అయినప్పుడు వెంటనే వారికి కావలసిన వైద్య సహాయాన్ని వైద్యుని, వైద్యంలో కనీస అవసరాల లభ్యతను త్వరితగతిన తెలుసుకోవడానికి వారికి అవసరమైన ఆర్థిక సౌలభ్యాన్ని కలగజేయడమే ఈ




ప్రాజెక్టు ముఖ్య లక్ష్యం. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ శ్రీ మద్దిశెట్టి శ్రీధర్ ప్రథమ బహుమతి పొందిన రాజేంద్రని ఎంతో అభినందించారు. అలాగే కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి డీన్ ఆఫ్ అకాడమిక్స్ డాక్టర్ సివి సుబ్బారావు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కేష్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎస్.గిరిబాబు, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు ప్రథమ బహుమతి పొందిన డి.రాజేంద్రని అభినందించారు.

## వంద లీటర్ల బెల్లంఊట ధ్వంసం

కొమరోలు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని అల్లినగరం గ్రామపంచాయతీ ఎర్రగుంట్ల అటవీ ప్రాంత సమీపంలో నాటుసారా బట్టీలు నిర్వహిస్తున్న విషయాన్ని తెలుసుకున్న ఎస్‌టిఎఫ్ సిబ్బంది నవోదయం 2.0 కార్యక్రమంలో భాగంగా గురువారం నాడు స్టేట్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ బాల నరసింహారావు, స్థానిక ఎక్సైజ్ సీఐ ఎంజె రావు, కొమరోలు ఎస్సై నాగరాజు ఆధ్వర్యంలో దాడులు జరిపి 100 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. ఈ దాడిలో నాటు సారాబట్టి నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి, 20 లీటర్ల నాటు సారాను, ఒక పల్సర్ బైక్ను స్వాధీనం చేసుకొని కోర్టుకు అప్పగించినట్లు తెలియజేశారు. నాటు సారాను తయారు చేయటం అమ్మడం కలిగి ఉండటం రవాణాని చేయటం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిషేధించి ప్రత్యేక చట్టాన్ని రూపొందించింది అని కనుక అటువంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, అటువంటి సమాచారం ఎవరికైనా తెలిసిన స్థానిక ఎక్సైజ్



ఇన్స్పెక్టర్ నెంబర్ 9440902507కు సమాచారం అందించినట్లయితే, సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి

**- మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య**



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలోని త్రిపురాంతకం గ్రామంలో అంబేద్కర్ నగర్లో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య మాల మహానాడు కార్యకర్తలు కలిసి వర్గీకరణ, క్రిమిలేయర్‌కు వ్యతిరేకంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిల్లా చెన్నయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అధికంగా ఉన్న మాలలను తక్కువగా చూపించి వర్గీకరణ విషయంలో మాలలను రాజకీయంగా ఆర్థికంగా దెబ్బతీయాలని రాష్ట్ర రాజకీయ పార్టీలు కేంద్ర రాజకీయ పార్టీలు ఒక పథకం ప్రకారం ఈ వర్గీకరణ దొడ్డిదారిలో చేశారని రిజర్వేషన్ శాతాన్ని 25కు పెంచి మాలలకు న్యాయం జరిగే విధంగా వర్గీకరణ జిల్లాల వారీగా చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రభుత్వాలు నిర్ణయించిన కమిటీలలో వర్గీకరణ విషయానికై బీసీలను కమిటీ మెంబర్లుగా ఎలా వేస్తారని ప్రశ్నించారు. ఏ రాష్ట్రంలో ఎస్సీ ఎమ్మెల్యేలు గానీ మంత్రులు గాని లేరా బాబాసాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన రాజ్యాంగ హక్కులతో ఎమ్మెల్యేలు మంత్రులుగా గెలిచి ఈరోజు జాతికి అన్యాయం జరుగుతున్న నోరు ఎత్తలేని ఎమ్మెల్యేలు మంత్రులు మాల జాతికి చేసేటువంటి ద్రోహాన్ని రాబోయే కాలాలకు శాపంగా మారుతుందని తెలియజేశారు.

## మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కార్డులు పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చీరాల మత్స్యకారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని చీరాల టీడీపీ అధికార ప్రతినిధి మద్దులూరి మహేంద్రనాథ్ అన్నారు. గురువారం టీడీపీ కార్యాలయంలో మత్స్యకారులకు డీజిల్ సబ్సిడీ కార్డులు ఆయన పంపిణీ చేశారు. మద్దులూరి మహేంద్రనాథ్ మాట్లాడుతూ చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య వాడ్రేవు నందు టూరిజం డెవలప్మెంట్ కొరకు ప్రణాళిక గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కు ప్రతిపాదనను పంపారని, వాడరేవు నందు పోర్ట్ ఏర్పాటు కొరకు మంత్రి గారితో చర్చించడం జరిగింది అని అన్నారు. మత్స్యకారులకు భరోసా కింద 20,000 ఆర్థిక సాయం అందిస్తుందని ముఖ్యంగా చేపల వేట నిషేధ కాలంలో వారి జీవనోపాధిని కాపాడటం కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. మోటర్



పడవ యజమాని నెలకు 300 లీటర్ల వరకు సబ్సిడీ పొందవచ్చుని, లీటరుకు తొమ్మిది రూపాయలు డీజిల్ సబ్సిడీని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిక్కి నారాయణరావు, పిన్నిపోయిన రామకృష్ణ, వాడరేవు సచివాలయ ఫిషరీస్ సిబ్బంది, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు దర్శి శ్రీ ప్రసన్నంజనేయ స్వామి తిరునాళ్ల



దర్శి, మేజర్‌న్యూస్: దర్శిలోని సువర్చాలా సమేత శ్రీ ప్రసన్నంజనేయ స్వామి తిరునాళ్ల శుక్రవారం జరగనుంది. ఉదయం 6 గంటల నుండి పూజ కార్యక్రమాలు జరుగుతాయాని నిర్వాకులు తెలిపారు. లక్ష తమలపాకులు తోఅర్చన నిర్వహిస్తారని తెలిపారు. గురువారం స్వామి వారికి మొక్కులు తీర్చుకున్నారు. తిరునాళ్ల సందర్భంగా మూడు విద్యుత్ ప్రభలను ఏర్పాటు చేయనున్నారు. టిడిపి ఆధ్వర్యంలో ఒకటి, జనసేన ఒకటి, వైకాపా ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## బీసీల అభ్యున్నతికి ప్రభుత్వ రాయితీ రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: కులవృత్తిదారులు ఆర్థికాభివృద్ధి కోసం ప్రభుత్వం ఇస్తున్న రాయితీ రుణాలను సద్వినియోగం చేసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు పేర్కొన్నారు. కలెక్టరేట్ గ్రీవిన్స్ హాలులో బిసి కుల వృత్తుదారుల తో గురువారం ఆధరణ పథకం ఫేస్ -3 రాయితీ రుణాల మంజూరు పై అవగాహన సదస్సును బీసీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వయం ఉపాధితో ఆర్థిక స్వలాభం కోసం రూ. లక్ష వరకు రాయితీ రుణాలను ప్రభుత్వం మంజూరు చేస్తుందని వివరించారు. ఈ రుణాలను అర్హులైన వారు రుణం మొత్తంలో 10 శాతం ముందుగా డిడి చెల్లించాల్సి ఉంటుందన్నారు. 10% డిడి చెల్లించిన వారికి మిగిలిన




90 శాతం ప్రభుత్వము ఆర్థిక సహాయాన్ని జత చేసి ఆయా కులవృత్తుదారులకు రుణ సదుపాయాన్ని కల్పిస్తారన్నారు. ప్రభుత్వం సూచించిన పనిముట్ల కాకుండా కులవృత్తులకు అవసరమైన వాటిని అందించేందుకు ఆర్థిక వెసులు బాటును అందజేస్తున్నామని ఈడీ తెలిపారు. ఆయా కులాల నాయకులు తెలిపిన అభిప్రాయాలను సేకరించారు. కార్యక్రమంలో ఆయా కులాల నాయకులైన వెంకటేశ్వర్ల, చేజర్ల సతీష్, శ్రీనివాసరాజు, మారం రవికుమార్, జొన్నాదుల వెంకటేశ్వర్లు ,పిన్నిబోయిన వెంకటేశ్వర్లు తదితరులు వారి అభిప్రాయాలను తెలియపరిచారు. అగ్నికుల క్షత్రియుల కార్పొరేషన్ డైరెక్టర్లు ముమ్మిడి రామకృష్ణ, వి. వెంకటేశ్వర్లు, మాట్లాడుతూ బీసీల అభ్యున్నతే ధ్యేయంగా రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. బీసీల అభ్యున్నతి కోసం ఈ ఏడాది రాష్ట్ర బడ్జెట్లో రూ.47 వేల కోట్లు కేటాయించడం జరిగిందన్నారు. బీసీ సంక్షేమం సంఘం జిల్లా ఇన్చార్జి అధ్యక్షులు బాపట్ల రవి కుమార్ మాట్లాడుతూ ఇస్తున్న రుణాలను అర్హులైన వారు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలన్నారు.



## పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులకు వినతి

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: పని ఒత్తిడి తగ్గించాలని కోరుతూ పంచాయతీ కార్యదర్శులు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో డి ఈశ్వరమ్మకు వినతి పత్రం అంద జేశారు. వివిధ రకాల సర్వే లు నిర్వహించడం తోపాటు సచివాలయాల పనులు వల్ల మరింత పని భారం పెరిగిందని, దీంతో మానసికంగా, శరీరకంగా అలసిపోవడంతో పాటు అందోళన చెందాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని వినతి పత్రంలో పేర్కొన్నారు. సచి వాలయం పనులు మినహాయించాలని కోరారు. ఇప్పటికే ఇంటి పన్నులు వసూలు చేపడుతున్నామని, సర్వేలు కూడా చేస్తున్నట్లు చెప్పారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస రావు, పిచ్చయ్య బాబు, వడ్డే బ్రహ్మనాయుడు, గుర్రం భాస్కర్, షేక్ ఖాసిం వలి,సుఖంధర్, ఉదయ్ కిరణ్ తదితరులు ఉన్నారు.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన సింగారెడ్డి వెంకటరెడ్డి



పొదిలి ,మేజర్ న్యూస్ : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని గురువారం మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు, మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డిల ఆధ్వర్యంలో వైఎస్సీపీ నాయకులు సింగారెడ్డి వెంకటరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పట్టణంలోని పలు సమస్యలను మాజీ సీఎం జగన్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ సమస్య వచ్చినా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని జగన్ కోరారు. పార్టీ అధికారంలో లేదని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీదేనని, పార్టీ కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు.

## జగన్‌ను మర్యాదపూర్వకంగా కలసిన కందుల రాజశేఖర్

పొదిలి, మేజర్‌న్యూస్: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని గురువారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర విద్యార్థి విభాగం ప్రధాన కార్యదర్శి కందుల రాజశేఖర్ తాడేపల్లి లోని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జగన్‌కు పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. భవిష్యత్తు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దేనని ఎవరు అధైర్య పడాల్సిన పనిలేదని, పార్టీ అభివృద్ధి కోసం గట్టి కృషి చేయాలని జగన్ కోరారు.



# ఐజిడి ఆధ్వర్యంలో పోషణ్ మేళా

పొదిలి, మేజర్‌న్యూస్: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో ఐ జి డి, ఐటిసి ల ఆధ్వర్యంలో గురువారం పోషకాహారము అయోడిన్, ఐరన్, సమ తుల ఆహారం మీద విద్యా ర్థులు, తల్లిదండ్రులు, అంగన్వాడి, ఆశ సిబ్బంది, ఉపాధ్యాయులకు పోషణ్ మేళా కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఐ జి డి సంస్థ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లాలో వయోజన బాల బాలికలు మరియు గర్భిణీ స్త్రీలు ఇతర మహిళల్లో పోషకాహార లోపం మరియు అయోడిన్ లోపం ఎక్కువగా ఉందని గుర్తించి తమ సంస్థ ద్వారా జిల్లాలోని అన్ని గ్రామాల్లోని పాఠశాల ల్లోని విద్యార్థులకు, సాధారణ ప్రజానీకానికి అయో



డిన్, పోషకాహారము, సమతుల ఆహారం వంటి విషయాల మీద అనేకమైన అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ప్రజలకు పోషణ్ మేళా నిర్వ హించి ఆరోగ్య విషయాలపై అవగాహన కల్పించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వైకుంఠపాళి, రింగాట,వీల్ గేమ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ సిబ్బంది అరుణ జ్యోతి, నారాయణమ్మ, రంగ లక్ష్మి, దివ్య, రేవతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపా ధ్యాయులు, ఆశ, అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

# అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా చిట్టిపాటి వెంకటేశ్వర్లు ఏకగ్రీవం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర వ్యాప్త విలీనసభ గురువారం గుంటూరు నగరంలో జరిగింది. ఈ విలీన సభకి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులు, రైతు కూలీలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. సభ అనంతరం 33 మందితో నూతన రాష్ట్ర కార్యవర్గం ఎన్నికైంది. ప్రకాశం జిల్లా నుంచి కామ్రేడ్ చిట్టిపాటి వెంకటేశ్వర్లు తిరిగి రెండవసారి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ



సందర్భంగా చిట్టిపాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పొగాకు, మిర్చి సెనగ, పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ల్యాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేయా లన్నారు. అసైన్మెంట్ యాక్ట్‌ను సవరణ చేసి, అర్హులైన దళిత, గిరిజనులకు పట్టాలు ఇవ్వాలన్నారు. సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా పోరాటం చేస్తానని ఆయన తెలియ జేశారు.

# హెచ్ఎంపై కేసు నమోదును ఖండిస్తున్నాం: యుటిఎఫ్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే.విజయలక్ష్మిపై కనిగిరి పోలీసులు కేసుపెట్టడాన్ని ఖండిస్తున్నట్టు యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి టి.రమణా రెడ్డి, షేక్ ఖాజా రహంతుల్లా, యం.రాము, సీనియర్ నాయకులు మీగడ వేంకటేశ్వర రెడ్డి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శి మల్లిఖార్జున, నర సింహులు ప్రకటించారు. స్కూల్లో ఒక ఉపాధ్యా యుడు బాలికల్లై లైంగిక వేదింపులుకు పాల్పడినట్లు తనదృష్టికి రాగానే డిఇఓ, డిప్యూటీ ఈవో, మండల విద్యాశాఖ అధికా రులు దృష్టికి తీసుకువచ్చి ఆయనపై చర్యలు తీసుకో వడానికి తనవంతు కృషి చేసిందన్నారు. 19న మధ్యాహ్నం 2గం తరువాత బాలికల తల్లుల పేరుతో కొందరు బురఖాలు వేసుకుని పోలీసుల ఎదుటే స్కూల్లోకి ప్రవేశించి, ప్రధానోపాధ్యాయిని,





మహిళా స్కావెంజర్‌పై భౌతికదాడిచేసి కొట్టి, హెచ్ఎమ్ నల్ల పూసల గొలుసు లాక్కుని వెళ్ళుచుండే పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం గర్హనీయం అని పేర్కొన్నారు. ప్రధానోపాధ్యాయురాలు, మహిళా స్కావెంజర్‌పై దాడి చేసి గాయపరిచిన బురఖా దొంగలను గుర్తించి అరెస్టు చేసి, వారు దొంగలించిన నల్లపూసల గొలుసు ఆమెకు చేర్చుటకు పోలీసులు సహకరిస్తారని, హెచ్ఎమ్‌పై పెట్టిన కేసు విత్‌డ్రా చెయ్యాలని పోలీసు అధికారులను కోరారు.

# పోక్సో చట్టంపై అవగాహన

కనిగిరి, మేజర్‌న్యూస్: లైంగిక నేరాల నుంచి పిల్లలకు రక్షణ నిచ్చే చట్టం పోక్సో యాక్ట్ అని కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ పేర్కొన్నారు. గురువారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో కృష్ణ చైతన్య డిగ్రీ కళాశాల నందు కనిగిరి మండల న్యాయసేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి కె.భరత్ చంద్ర నేతృత్వంలో పోక్సో చట్టం మొదలు పలు అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ చైర్మన్, న్యాయవాది షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ న్యాయం ప్రతి ఒక్కరి హక్కు అని అన్నారు. చట్టాలపై అవగాహన ఎంతో అ వసరమని పేర్కొన్నారు. రాజ్యా ంగం అందరికీ సమాన హక్కులను కల్పించిందన్నారు. పోక్సో చట్టం ప్రకారం లైంగిక నేరాలకు పాల్పడే కఠినమైన శిక్షలు ఉంటాయన్నారు.న్యాయవాది పాశం పిచ్చయ్య మాట్లాడుతూ పోక్సో చట్టంతో పాటు సైబర్ నేరాలు,ఈవ్ టీజింగ్ కు సంబంధించిన చట్టాలు



శిక్షలు వివరించారు. అలాగే మోటార్ చట్టం, ఐ టి చట్టం,బాల్య వివాహల నిషేధ చట్టంపై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ మల్లికా ర్జునరెడ్డి, ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, అధ్యాపకులు కిషోర్, పారా లీగల్ వాలంటీర్, గుడ్ హెల్ప్ ఫౌండేషన్ రమేష్ బాబు, విద్యార్థిని విద్యార్థులు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో శ్రీనివాసులు మృతి



పెద్దారవీడు, మేజర్‌న్యూస్:మండలం తమ్మడపల్లి గ్రామానికి చెందిన సీపీఐ అనుబంధ సంస్థ హనుమాన్ జంక్షన్ ముఠా కార్మిక సంఘం సెక్రటరీ కన్నెబోయిన శ్రీనివాసులు వయసు 40, కుంట దగ్గర మిర్చి అన్లోడ్ చేస్తూ గుండె పోటు వచ్చి కుప్ప కూలి పడిపోయాడు, వెంటనే సహచర కార్మికులు ఆయనను డాక్టర్ రవీంద్ర వైద్యశాల, యర్రగొండపాలెంకు తీసుకుని వెళ్లి చూపిస్తుండగా మరణించాడు. ఆయనకు భార్య వెంకటమ్మ, పిల్లలు శివ ఇంటర్, కుమార్తె మల్లీశ్వరి డిగ్రీ చదువుచున్నారు, అకాల మరణం చెందిన కన్నెబోయిన శ్రీనివాసులు కుటుంబాన్ని పరామర్శిం చారు. కార్మిక శాఖ వారువెంటనే స్పందించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బాల శేఖర్ ముఠా కార్మికులు, బంధువులు, గ్రామ పెద్దమనుషులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రాయితీపై విద్యుత్ అధిక లోడు క్రమబద్ధీకరణ: విద్యుత్ ఎఇ

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అధికలోడు క్రమబద్దీకరణకు ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందని కావలసిన వినియో గదారులు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల విద్యుత్ ఎఇ షేక్ రసూల్ ఒకప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎఇ మాట్లాడుతూ అధిక లోడు విద్యుత్ అవసరమైన వినియోగదారులు క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకోవాలని ఒకకిలోవాట్ అదనపులోడుకు 2,350 రూపాయలు చెల్లించవలసి ఉండగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యుత్ సంస్థ 50శాతం రాయితీ కల్పించగా మిగతా 1,250 రూపాయలు వినియోగదారులు చెల్లించాలని ఐదు కిలోవాట్లకు తక్కువ అవసరమైన వారు వినియోగదారుల రెవెన్యూ కార్యాలయంలో ఐదు కిలోవాట్ల కంటే ఎక్కువ అవసరమైన వినియో గదారులు మీసేవా కేంద్రాల్లో రుసుం చెల్లించి క్రమబద్దీకరణ చేసుకోవాలని ఈ అవకాశం జూన్ 30వతేది వరకు మాత్రమే ఉన్నట్లు వివరాలకు విద్యుత్ కార్యాలయం లేదా విద్యుత్ సిబ్బందిని సంప్రదించాలని ఎఇ రసూల్ తెలిపారు.

## జాతీయస్థాయి కబడ్డీ రిఫరీగా శ్రీనివాసరావు ఎంపిక



ఉలవపాడు, మేజర్ న్యూస్: మండలంలోని కరేడు గ్రామానికి చెందిన సాదం శ్రీనివాసరావు ఎన్.ఐ. ఎస్ కబడ్డీ జాతీయస్థాయి కబడ్డీ టోర్నమెంట్ రిఫరీగా ఎంపికయ్యాడు. ఈ నెల 27 నుండి 30వ తేదీ వరకు బీహార్ రాష్ట్రంలోని బుద్ధ గయలో జరిగే 34వ సబ్ జూనియర్ జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఆంధ్రప్రదేశ్ రిఫరీస్ బోర్డు నుండి రిఫరీగా ఎంపికైనట్లు రాష్ట్ర కబడ్డీ అసోసి యేషన్ జనరల్ సెక్రెటరీ ఎలమంచిలి శ్రీకాంత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన శ్రీనివాసరావును ప్రోత్సహించిన మామయ్య ఉమ్మడిపోలు శ్రీనివాసులు, పిడి ఆసోది రవి కిరణ్ కుమార్ రెడ్డి, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ రిఫరీస్ బోర్డ్ కన్వీనర్ పి.రవీంద్ర బాబు, ఆంధ్ర కబడ్డీ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ ఎలమంచిలి శ్రీకాంత్, నెల్లూరు జిల్లా కబడ్డీ అసోసియేషన్ సెక్రెటరీ వాయిల శీనుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. జాతీయస్థాయి రిఫరీగా ఎంపికై న శ్రీనివాసరావుకు వ్యాయామ ఉపాధ్యాయులు ఒగు బోయిన శ్రీనివాసులు, పిగిలి శ్రీనివాసులు, ఎన్.వెంకట్రావు, కె.ప్రభాకర్, జి.ప్రభా కర్, ఎం.మోహన్ రావు, ఎన్ఐఎస్ కబడ్డీ కోచ్ శివ సిసింద్రీ, వాయిల బాబు, కరేడు గ్రామ ఓర గుంటమ్మ తల్లి స్పోర్ట్స్ క్లబ్ సీనియర్ క్రీడాకారులు, గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.



## హుస్సేన్‌రావు అకాల మరణం బాధాకరం: కదిరి పార్ధసారధి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: టిడిపి నాయకులు, పామూరు మాజీ జడ్పిటిసి మోరుబోయిన హుస్సేన్ రావు అకాలమరణం బాధాకరమని కదిరిబాబురావు విద్యాసంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ కదిరి పార్ధసారధి అన్నారు. గురువారం హుస్సేన్ రావు అకాలమరణం చెందిన విషయం తెలిసిన కదిరి పార్ధసారధి పామూరు మండలం మోపాడు గ్రామంలో హుస్సేన్ రావు భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా కదిరి పార్ధసారధి మాట్లాడుతూ హుస్సేన్ రావు రాజకీయంగా తమతోఉండి ఎన్నికల్లో కష్టపడి పనిచేసి సలహాలు సూచనలు ఇచ్చేవారని పామూరు మండలంలో మంచి రాజకీయ నాయకుని కోల్పోవడం విచారకరమని ఆయన అకాలమరణం తీవ్ర దిగ్భ్రాంతి కలిగించినట్లు పార్ధసారధి అన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలసిన బిజెపి నాయకులు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ బిజెపి అధ్యక్షులు అపిశెట్టి ఉదయ్ శంకర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్‌ను కలసి గిద్దలూరు పట్టణంలో ప్రతి సెంటర్‌లో చలువ పందిళ్ళు, చల్లని నీటి చలివేంద్రాలు, ఎండలు తీవ్రంగా ఉండడము వలన ప్రజలు చాల ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలో ఎక్కడ మంచినీటి కేంద్రాలు, చలువ పందిళ్ళు అవసరాన్ని గుర్తించి వెంటనే ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, పట్టణంలో దోమల విపరీత ంగా ఉన్నాయి కావున ప్రతి వారం దోమల ఫాగింగ్ తప్పనిసరి కొనసాగించాలని, అలాగే గాంధీ బొమ్మ సెంటర్‌లో యూరినల్ సెంటర్, టాయిలెట్‌లు తప్పని సరిగా ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షు లు భవనాసి వెంకట రామాంజనేయులు పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా జిల్లా మైనార్టీ అధ్య క్షులు షేక్ ఖాదర్ వలీ షఫీ, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, సీనియర్ నాయకులు రాచర్ల కాసులు, పట్టణ నాయకులు మునగనూరి రామకృష్ణ, సీనియర్ నాయకులు వినోద్ కుమార్ రెడ్డి, గర్రె శ్రీధర్, కొప్పరపు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఆధార్ కేంద్రంలో 24మంది నమోదు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని పెదగోగులపల్లె సచివాలయంలో గురువారం ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం ఏర్పాటుచేసి 24మందికి ఆధార్ నమోదు చేశారు. ఈ సందర్భంగా సచివాలయం పరిధిలోని పెదగోగులపల్లె, వెంగనగుంట పంచాయతీలకు చెందిన 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆధార్ క్యాంపులో చిన్నపిల్లల ఆధార్ నమోదు సహా పలువురికి చెందిన చిరునామా మార్పు లు, పేర్లు తదితర సవరణలు చేసినట్లు మొత్తం 24మందికి ఆధార్ నమోదు సవరణలు చేసినట్లు పంచాయతీ కార్యదర్శి వాణి తెలిపారు. అదేవిధంగా శుక్రవారం మండలంలోని పెదరాజుపాలెం సచివాల యంలో ప్రత్యేక ఆధార్ నమోదు కేంద్రం నిర్వహించ నున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వాణి, ఆధార్ నమోదు డిజిట ల్ అసిస్టెంట్లు మమత, నరేష్ కుమార్, సచివాలయ, అంగన్వాడీ సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# కళ్ళెదుటే ఎండుతున్న బత్తాయి చెట్లు

◆ కంటికి రెప్పలాగా చూసుకున్న చెట్లు కళ్ళెదుటే ఎండిపోతున్న తోటలు

◆ ఎందుకు ఎండుతున్నాయో అర్ధం కాక అన్నదాత నిరాశ

◆ కన్నెత్తి చూడని ఉద్యానవన శాఖ

పామూరు, మేజర్‌న్యూస్: బత్తాయి తోటలు అంటే ఒకప్పుడు కాసులు కురిపించే పంట. అలాంటి బత్తాయి తోటలు నేడు కనుమరుగై పోతున్నాయి. ఏళ్ల తరబడి కంటికి రెప్పలా చూసుకుంటూ పెంచిన బత్తాయి చెట్లు కళ్ళెదుటే చెట్లకు పుష్కలంగా కాయలు ఉన్న చెట్లు కళ్ళ ముందు ఎండిపోతున్నాయి. ఎందుకు ఎండిపోతున్నాయో అర్థం కాక దిక్కుతోచని స్థితిలో అన్నదాతలు కొట్టుమిట్టాడుతున్నారు. బత్తాయి తోటలను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వవలసిన ఉద్యానవన అధికారులు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. తోటలకు నీరు పుష్కలంగా ఉన్నప్పటికీ ఎందుకు చనిపోతున్నాయో అర్థం కాక రైతులు తల పట్టుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు బత్తాయి తోటను పరిశీలించి ఎండిపోతున్న



చెట్లను పరిశీలించి ఎందుకు ఎండిపోతున్నాయో రైతులకు సూచనలు ఇచ్చి ఏళ్ళ తరబడి పెంచిన చెట్లు చనిపోకుండా కాపాడేందుకు సలహాలు చూసిన ఇవ్వాలని బత్తాయి రైతులు కోరుతున్నారు.

# కొటికల పెద్దక్క 108వ జయంతి వేడుకలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చిన్న ముప్పలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కొటికల పెద్దక్క (బువ్వ జేజ) 108వ పుట్టినరోజు కార్యక్రమం మనవళ్లు కొటికల బాదుర్ల బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం మండల విద్యాశాఖ అధికారి గుర్రం పెద్దిరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దల యందు ప్రేమతో గత 108 సంవత్సరాల క్రితం పుట్టిన నానమ్మ జయంతి కార్యక్రమం మన పాఠశాలలో గత పది సంవత్సరాలుగా జరుపుకోవాలని ఆలోచన రావడం అభినందనీయమని అన్నారు. పెద్దక్క కుటుంబం ఆమెను ఆదర్శంగా తీసుకొని విద్యార్థినీ విద్యార్థులకు అన్న సంతర్పణ పెన్నులు ప్యాడ్లు, ఐదుగురు మహిళలకు సన్మానం చేసి చీరలు పంపిణీ చేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి చదవాలని అన్నారు. అనంతరం కొటికల అంకాలమ్మ ఓసూరి శుభలక్ష్మమ్మ బొప్పరాజు లలితాదేవి బొప్పరాజు శివమ్మ బొప్పరాజు



సుబ్బలక్ష్మమ్మలకు సన్మానం చేయడం జరిగింది. పాఠశాల సిబ్బంది కొటికల బాలబాదుర్లకు మెమొంటో ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ2 రమణయ్య ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కుందూరు వెంకటేశ్వర రెడ్డి, కుడారి రామ్మోహన్, సిఆర్‌పి కొటికల చిన బాదుర్ల, ముప్పలపాడు సర్పంచి కొటికల అంకాలమ్మ, దిరిశనం వెంకటేశ్వర రెడ్డి, వెండి దండి మాలకొండ రెడ్డి, వెండి దండి శివారెడ్డి దమ్ము చెన్నకేశయ్య, పెరుమాళ్ళ బాల చెన్నయ్య, కొటికల రామకృష్ణ, మాజీ ఎస్ఎంసి చైర్మన్ కుమ్మరి నాగేశ్వరరావు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వ్యవసాయంతో అధిక దిగుబడి

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రైతులు ప్రకృతి వ్యవసాయం సాగుచేయడం వలన పంటల్లో పెట్టుబడి ఖర్చు తగ్గి అధిక దిగుబడి మంచిఆదాయం ఆరోగ్యం పొందవచ్చని పలువురు అధికారులు అన్నారు. గురువారం మండలంలోని చింతపూడు రైతుసేవా కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ప్రజాభాగస్వామ్య ప్రకృతి వ్యవసాయ పథకం కింద 2025 ఖరీఫ్ సీజనుపై ప్రణాళికలో భాగంగా ప్రకృతి వ్యవసాయ అధికారులు వెలుగు అధికారులు సమన్వయంగా రైతులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కనిగిరి డివిజన్ ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ డి.విజయరాణి మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయ విధానం అవలంభించడం వలన రసాయనిక ఎరువుల వాడకం తగ్గి ఖర్చు తగ్గుతున్నట్లు అదేవిధంగా



అధికదిగుబడి సాధించి ఆదాయవనరులు పెరుగుతాయని తెలిపి ప్రకృతి వ్యవసాయం గురించి వివరించారు. మండల వ్యవసాయ అధికారి బి.సంపత్ కుమార్, వెలుగు ఎపియం యం.లక్ష్మీనారాయణలు మాట్లాడుతూ ప్రకృతి సేద్యానికి వెలుగు సంస్థ అందిస్తున్న పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు బి.సంపత్ కుమార్, డి.విజయరాణి, యం.లక్ష్మీనారాయణ, ఎంపిఇఓ పి.శ్రీనివాసులు, వ్యవసాయ, వెలుగు సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో మాజీ జడ్పిటిసి మృతి

పామూరు, మేజర్‌న్యూస్: మండల టిడిపి సీనియర్ నాయకులు మాజీ జడ్పీటీసీ సభ్యులు మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్ (55) గుండెపోటుతో గురువారం మృతి చెందారు. మోపాడు గ్రామానికి చెందిన మోరుబోయిన హుస్సేన్ రావు యాదవ్ రాజకీయ రంగ ప్రవేశం చేసిన నాటి నుంచి సుదీర్ఘంగా టిడిపికి కట్టుబడి పనిచేశారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనప్పటికీ పార్టీని అంటిపెట్టుకుని కార్యక్రమాల్లో ముందుండే వారు. ఆయన మృతి పట్ల కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు



ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, బొల్లా నరసింహారావు, యారవ శ్రీనివాసులు, మార్నేని రామకృష్ణ, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, చుంచు కొండయ్య, మన్నం రమణయ్య, షేక్. గౌస్ బాషా, పందిటి హరీష్, ఉప్పలపాటి హరిబాబు, దయండే శివశంకర్, ఆరెకొండ హరిప్రసాద్,ఫిష్. రంతుల్లా, దేవరపు మాల్యాద్రి, దారపనేని సుబ్బారావు, మోరు బోయిన నరసింహారావు, షేక్.ఖాజా రంతుల్లాలు దిగ్భ్రాంతి వ్యక్తం చేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## బాలికల పాఠశాల హెచ్‌ఎంపై కేసు నమోదు

కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రభుత్వ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.విజయలక్ష్మిపై కేసు నమోదు చేసినట్లు కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యస్వంత్ గురువారం తెలిపారు. బాలికల పాఠశాలలో మైనర్ బాలికను లైంగికంగా వేధిస్తున్న ఉపాధ్యాయుడు రంగారెడ్డిపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసిన విషయం విధితమే. పాఠశాలలో బాలికలను ఉపాధ్యాయుడు వేధిస్తున్న విషయం పోలీసులకు ఫిర్యాదు చేయనందుకు సెక్షన్ 21 పోక్సో యాక్ట్ ప్రకారం హెచ్ఎమ్ కె.విజయలక్ష్మిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్పీ చెప్పారు.




## దశదిన కర్మలో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని నరవ రోడ్డులోని ఆనంద నిలయంలో మాజీ ఎంపీపీ కీ.శే. దప్పిలి లక్ష్మమ్మ దశదిన కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, పట్టణ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు శాఖా గ్రంథాలయంను జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కాసు ఆదిలక్ష్మి గురువారం ఆకస్మిక సందర్శించారు. సంతనూతలపాడు శాఖా గ్రంథాల యంలోని రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ సభ్యత్వ టార్గెట్‌ను ఈ మేరకు పూర్తి చేసినట్లు జిల్లా కార్యదర్శి ఆదిలక్ష్మి తెలిపారు. గ్రంథాలయ సెస్ ప్రతివారం బకాయిలు సంబంధిత అధికారులను కలిసి బకాయి వసూలు చేయుటకు ప్రయత్నించమన్నారు. ప్రతి నెల గ్రంథాలయ సెస్సు రిపోర్టు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథ పాలకులు కె.సత్యనారాయణ పాల్గొన్నారు.

## వంద ఎకరాల్లో కంది పంట దగ్ధం



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కంబాల దిన్నె గ్రామంలో మెట్ట ప్రాంతాలలో రైతులు సాగు చేసిన కంది పంట కోత దశలో ఉన్న తరుణంలో 100 ఎకరాలు కంది పంటలో ఆకతాయిలు నిప్పండిం చడంతో కాలి బూడిదైపోయింది. గుర్తు తెలియని దుండగులు నిప్పంటించారని బాధితులు ఆరోపిస్తు న్నారు. కాలిపోతున్న పంటను రక్షించేందుకు అగ్నిమా పక కేంద్రం వచ్చి మంటలను అదుపుదల చేసింది అయినప్పటికీ పంట పూర్తిగా దగ్ధం అయిపోయింది. విషయం తెలుసుకున్న తహసిల్దార్ రమణారావు కాలిపోయిన కంది పంటను పరిశీలించారు. ఆరుకాలం కష్టించి చేతికి వచ్చే చివరి క్షణంలో ఆకతాయిల చేతిలో కాలిపోయిన కంది పంట రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని తెలుగు రైతు మండల అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, ఏలూరి నరసింహారావు కోరారు.

## నేటి నుంచి సంపద కేంద్రంలో ఎల్టీసి ట్రైనింగ్

**- హాజరుకానున్న డిపిఓ గొట్టిపాటి**

పామూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని చెత్త నుండి సంపద కేంద్రంలో నేటి నుంచి ఆరు రోజులపాటు ఎల్టిసి ట్రైనింగ్ సమావేశం జరుగుతుందని మేజర్ పంచాయతీ కార్యదర్శి అరవింద తెలిపారు. ఈ సమావేశానికి జిల్లా పంచాయతీ అధికారి గొట్టిపాటి వెంకటరత్నంతో పాటు డివిల్పిఓ హనుమంతరావు, ఎంపీడీవో బ్రహ్మయ్య హాజరవుతున్నారన్నారు. పంచాయతీ కార్యదర్శులు, గ్రీన్ అంబాసిడర్లు సమావేశంలో పాల్గొనాలన్నారు.



## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుంకట్టాలి : బాల

బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ తమ పరిధిలో కృషి చేయాలని బాపట్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు బ్రహ్మాండం బాల నారాయణ అన్నారు. బాల నారాయణ పుట్టినరోజు సందర్భంగా బాపట్ల ఏరియా ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా బీజేపీ అధ్యక్షుడు యార్లగడ్డ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతతో పర్యావరణానికి హాని కలిగించే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను వాడకూడదని, వ్యక్తిగత పర్వ దినాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని అలవాటుగా మార్చుకుని పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, బాబూ నాగేంద్ర, తిరుపతయ్య, తిల క్, కామరాజుగడ్డ శ్రీనివాస్, బంద్రెడ్డి రజని, నటరా జన్, యువమోర్చా అధ్యక్షుడు నాళం నరేష్, నరాల శెట్టి శ్రీనివాస్, వల్లూరి భావనారాయణ, తురగా గోపి, రత్తయ్య, సత్య ప్రతాప్, కొండారెడ్డి అనీల్ కుమార్, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు గుంద్రెడ్డి శ్రీ హరి, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## వీధి కుక్కల సంతతి నివారణ చికిత్స విధానం పరిశీలించిన కమిషనర్



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని రాజీవ్ గాంధీ కాలనీ లో గల వీధి కుక్కల సంతానోత్పత్తి నియంత్రణ చికిత్స విధానాన్ని గురువారం మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథ రెడ్డి, బాపట్ల జిల్లా పశు వైద్యాధికారి బి.వేణుగోపాల్ తో కలిసి పరిశీలించారు. వీధి కుక్కలకు సంతాన ఉత్పత్తి నియంత్రణ శస్త్ర చికిత్సలను ఇప్పటికే ప్రారంభించా మని, పట్టణంలోని వార్డుల నందు వీధి కుక్కలను పట్టడం జరుగుతుందని స్నే యానిమల్ సొసైటీ జిల్లా పశు వైద్యాధికారి కి, కమిషనర్ కి తెలియజే యగ వారు తెలియజేసిన విషయాలపై జిల్లా వైద్యాధికారి వారు సంతృప్తి వ్యక్తం చేశారు. శస్త్ర చికిత్సల విధానాన్ని వేగవంతం చేసి పట్టణంలో వీధి కుక్కల బెడద లేకుండా చూడాలని సొసైటీ వారికి కమిషనర్ తెలియజేశారు.

## బాధితురాలికి ఆర్థిక సాయం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని ఓబుళాపురం గ్రామంలో ఆదివారం వేకువజామున దుగ్గిపోగు రాములమ్మకు చెందిన పూరి గుడిసె కాలిపోయింది, ఈ సంఘటనలో గుడిసెలోని సామగ్రితో పాటు తన కుమార్తె వివాహం కోసం దాచి ఉంచిన నగదు కూడా అగ్నికి ఆహుతి అయ్యింది. ఈ విషయం తెలుసుకున్న గిద్దలూరు వైసిపి యువ నాయకుడు వేమిరెడ్డి రామచంద్ర రెడ్డి సంఘటన స్థలానికి చేరుకుని బాధితురాలికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ షొసైటీ ఛైర్మెన్ బొర్రా కృష్ణ రెడ్డి, సర్పంచ్ బొర్రా సుధాకర్ రెడ్డి, వైస్ సర్పంచ్ పల్లా సుబ్బారెడ్డు, మాజీ సర్పంచ్ శీలం పోట్రెడ్డి, ఎంపీటీసీ దేవదాస్, వార్డు మెంబర్ భూమిరెడ్డి, ఇ.దిలీప్ రెడ్డి, తాటగిరి ప్రతాప్, దుగిప్పోగు యావన్, కొమునూరి సుబ్బయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల వినియోగంపై ఉక్కుపాదం





బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణంలో యువత మాదకద్రవ్యాల వినియోగం పై ఉక్కు పాదం మోపారు పట్టణ సీఐ రాంబాబు. బాపట్ల జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డి.ఎస్.పి రామాంజనేయులు పర్యవేక్షణలో పట్టణంలోని నిర్మానుష ప్రదేశాలలో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ యువత మాదకద్ర వ్యాలను వినియోగించకుండా ఎప్పటికప్పుడు సిబ్బందిని అప్రమత్తం చేసి పర్యవేక్షిస్తున్నారు. యువత ఎవరైనా తారసపడితే వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. మూడు రోజుల క్రిందట పెదనందిపాడు ఆర్ఓబి వంతెన మెట్లపై ముగ్గురు యువకులు ఇంజక్షన్ రూపంలో మత్తుని ఎక్కించుకుంటున్న దృశ్యం సామాజిక మధ్యమాలు హల్చల్ చేయగా ఈ ఘటనపై సీఐ అప్రమత్తమై సిబ్బందిని పంపించి యువకులను అదుపులోకి తీసుకొని వారికి విక్రయిస్తున్న వారి వివరాలు సేకరించారు. ఇలాంటి సంఘటనలు పురావతం కాకుండా ఆర్వోబి వంతెన మెట్లకు విద్యుత్ దీపాలు సీసీ కెమెరా తో నిఘా ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యుక్త వయసు పిల్లల్లో విపరీతమైన ఉత్సాహం ఉంటుంది. పలు రకాల సహసాలు చేయాలని వారి మనసు ఆరాటపడుతుంది. అది వారిని మత్తు పదార్థాల వైపు నడిపించే ప్రమాదం ఉంది. మొదట సరదాగా సాహసంగా ప్రారంభమై వ్యసనంలా మారి జీవితం నాశనం చేస్తుందన్నారు. వీటివల్ల ఆరోగ్య ఆర్థిక సమస్యలు చుట్టూ ముడతాయని కుటుంబాలు అల్లకల్లాలమవుతాయని మానసిక సమస్యలు, నిరాశ, ఆందోళన, చేదు అనుభవాలు, చెడు స్నేహాలు మత్తు పదార్థాలకు బానిసలు కావడం కారణం కావచ్చు. తల్లిదండ్రులు పిల్లలను నిత్యం గమనిస్తూ ఉండాలని చెడుదారుల్లోకి వెళ్ళకుండా జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు.

# బాపట్ల కాలేజీ ఆఫ్ ఫార్మసీలో హాస్టల్ డే సెలబ్రేషన్స్




బాపట్ల, మేజర్‌న్యూస్: బి ఫార్మసీ కళాశాలలో హాస్టల్ డే సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు ముప్పలనేని శ్రీనివాసరావు పాల్గొని విద్యార్థులు నైతిక విలువలు పాటిస్తూ తమ పూర్తి శక్తి సామర్థ్యాలను తమ కెరీర్ అన్యున్నతకి వెచ్చించాల్సిందిగా విద్యార్థినిలకు పిలు పునిచ్చారు. సెక్రటరీ మానం నాగేశ్వరరావు మాట్లాడు తూ సోషల్ మీడియా రాజ్యమేలుతున్న తరుణంలో విద్యార్థినిలు సమయం వృధా చేసుకోకుండా సోషల్ మీడియా మాధ్యమాలకు దూరంగా ఉండాలని కోరా రు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం విద్యార్థినిలు నిర్వహించిన



సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.ఈ.జి. కె.మూర్తి, డాక్టర్ వి.సాయి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# జగన్మోహన్‌రెడ్డిని కలసిన సయ్యద్ గౌస్ మొహిద్దీన్

మార్కాపురం,మేజర్‌న్యూస్: గిద్దలూరు మాజీ శాసనసభ్యులు అన్న రాంబాబు , మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి గారి సమక్షంలో తాడేపల్లి క్యాంప్ ఆఫీసులో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నీ మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్.



# ఆహారంలో పీచు పదార్థం తగ్గితే ఏం జరుగుతుందో తెలుసా

ప్రజలు బరువు తగ్గడానికి, జీర్ణ సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవడానికి, మరియు పేగు సంబంధిత సమస్యల నుంచి బయటపడడానికి ఫైబర్ (పీచు పదార్థం) ఎక్కువగా ఉండే ఆహారం అధికంగా తీసుకోవడం చాలా అవసరం. తగినంత ఫైబర్ తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది మొక్కల ఆధారిత ఆహారాలలో ఎక్కువగా లభిస్తుంది.

తగినంత పీచు పదార్థం ఉన్న ఆహారం తీసుకోవడం వల్ల మలబద్ధకం సమస్య నుంచి ఉపశమనం లభిస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు అదుపులో ఉంటాయి. పేగు ఆరోగ్యం మెరుగుపడుతుంది, గుండె ఆరోగ్యం బాగుంటుంది. అంతేకాకుండా కొన్ని అనారోగ్య పరిస్థితుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

ఫైబర్ అధికంగా ఉన్న ఆహారాలు కడుపు నిండిన భావనను కలిగిస్తాయి, దీనివల్ల ఆకలి నియంత్రణలో ఉండి ఎక్కువగా తినాలనిపించదు. దాంతో బరువు పెరిగే అవకాశాలు తగ్గుతాయి. చాలామంది వారి రోజువారీ ఆహారంలో తగినంత ఫైబర్ ను తీసుకోలేకపోతుంటారు. దాంతో కొన్ని అసౌకర్య లక్షణాలను ఎదుర్కొంటారు. ఫైబర్ లోపం వల్ల కలిగే కొన్ని సంకేతాలు లక్షణాలు ఇప్పుడు తెలుసుకుందాం.



## జీతాలు విడుదల చేయాలి

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఆర్ డబ్ల్యూఎస్‌లో కాంట్రాక్ట్ వర్కర్స్‌గా పని చేస్తున్న కాంటాక్ట్ వర్కర్స్‌కి జీతాలు విడుదల చేయాలని కార్మికులు కోరారు. 2023 డిసెంబర్ నుంచి 2024 జులై వరకు జీతాలు పెండింగ్లో ఉన్నాయని, ఎన్నిసార్లు కాంటాక్టను అడిగిన ఇస్తామని చెబుతున్నారు తప్ప ఇవ్వలేదన్నారు. అలాగే డిఈ, ఎఈని అడిగిన ఇప్పిస్తామని చెబుతున్నారని, ఎంతమందిపై అధికారులకు దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదు ఈ నెల 21వ తారీకు లోపు స్పందించకపోతే జీతాలు చెల్లించకపోతే ఈనెల 22 నుండి కాంటాక్ట్ వర్కర్స్ మొత్తం అన్ని గ్రామాలకు దర్శి మండలం అన్ని గ్రామాలకు మంచినీళ్లు సరఫరా నిలిపి వేస్తామన్నారు. ధర్నా చేయుటకు నిర్ణయించుకొని ముందుగా సంబంధిత అధికారులకు తెలియచేస్తున్నట్లు తెలిపారు. ఎ.ఐ.టి.యు.సి నియోజకవర్గం కార్యదర్శి కాటంశెట్టి హనుమంతరావు, వైస్ ప్రెసిడెంట్ జూపల్లి కోటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

## బాధితునికి ఆర్థిక సాయం అందజేత



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని గంజివారిపల్లి రేంజి పరిధిలోని గంజివారిపల్లి బీటులో జంగంవారిపల్లి గ్రామానికి చెందిన ఎం శ్రీనివాసులు అనే వ్యక్తికి చెందిన ఆవును పెద్దపులి గతంలో చంపింది.అప్పట్లో ప్రాథమిక విచారణ జరిపి గంజివారిపల్లి ఫారెస్టు రేంజర్ ఎస్వి సుబ్బారావు బాధితునికి ఆర్థిక సహాయం మంజూరు చేయాలని ప్రభుత్వానికి నివేదిక పంపారు.దీంతో బాధితునికి రూ. 38 వేలు ఆర్థిక సహాయం మంజూరైంది.ఈ నేపథ్యంలో బాధితునికి ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ పి కరిముల్లా,బీట్ ఆఫీసర్ బాను ప్రసాదుల సమక్షంలో లబ్దిదారునికి రూ. 38 వేల ఆర్థిక సహాయం చెక్కును యర్రగొండపాలెం పట్టణంలోని గంజివారిపల్లి అటవీ శాఖ కార్యాలయంలో అందజేశారు.ఈ కార్యక్రమంలో అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలసిన మాజీ ఎమ్మెల్యే అన్నా, జంకె



మార్కాపురం, మేజర్‌న్యూస్: తాడేపల్లి పార్టీ ఆఫీసులో మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన గిద్దలూరు మాజీ శాసనసభ్యులు మార్కాపురం నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త అన్నా వెంకట రాంబాబు మరియు మార్కాపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు జంకె వెంకటరెడ్డి తాడేపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ ఆఫీసులో జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వారు ఇరువురు పార్టీ సమస్యలు నియోజకవర్గం సమస్య లను వైఎస్ జగన్మోహన్ రెడ్డి కి వివరించారు.

# వడదెబ్బతో అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్



బాపట్ల మేజర్‌న్యూస్: పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో వడగాడ్పులపై ముందస్తుగా తీసుకోవలసిన చర్యలపై ప్రజలకు అధికారులు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళి తెలిపారు. వడ గాడ్పులు తీసుకోవలసిన జాగ్రత్తలు, ప్రణాళికపై అధికారులతో గురువారం ఆయన స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఎండ తీవ్రత పెరుగుతున్న తరుణంలో ప్రతి మండల కేంద్రాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పట్టణ ప్రాంతాలలో అధికంగా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. బస్టాండ్, రైల్వే స్టేషన్లు, ఆటో స్టాండ్లు, పబ్లిక్ ప్రాంతాలలో చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ చెప్పారు. బస్టాప్, పబ్లిక్ ప్రాంతాలలో నీడ ఉండేలా పందిరి వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉపాధి హామీ పథకం పనులు జరిగే ప్రాంతాలలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తాగు నీరు, షామ్యానాలు వంటివి ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఉదయం 12గంటల నుంచి సాయంత్రం మూడు గంటలలోగా ఎవరు ఎండకు తిరగరాదన్నారు. అత్యవసర పరిస్థితుల్లో బయటకు వెళ్లల్సి వస్తే గొడుగులు వినియోగించాలన్నారు. ఒదులుగా ఉండే కాటన్ దుస్తులే ధరించాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే గ్లూకోజ్ వంటివి ఇవ్వాలని, తడిగుడతో తుడవాలని, తదుపరి పండ్ల రసాలు, మజ్జిగ వంటి పదార్థాలు తీసుకోవాలన్నారు. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా ఆస్పత్రిలో ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయడ్స్ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వడదెబ్బ తగిలిన వారికి తక్షణమే వైద్యం అందించేలా వైద్యాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ద్రవపదార్థాలు అధికంగా తీసుకోవాలనే విషయాలను ఆరోగ్య కార్యకర్తలు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేయాల్సి ఉందని ఆయన పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి జి.గంగాధర్‌గౌడ్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వెలుగొండ స్వామి తిరునాళ్ల ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి

## దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, సిఐ టి.వెంకటేశ్వర్లు



కొనకనమిట్ల, మేజర్ న్యూస్: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వెలుగొండ వెంకటేశ్వర స్వామి తిరుణాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భక్తులు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని దర్శి డిఎస్పి లక్ష్మీనారాయణ, సిఐ టి వెంకటేశ్వర్లు కోరారు. గురువారం వెలుగొండ క్షేత్రాన్ని సందర్శించి అక్కడి ఏర్పాట్లను స్వామి సేవకులు కుందూరు కాశిరెడ్డిది అడిగి తెలుసుకున్నారు. స్వామివారి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ లను ఏర్పాటు చేయాలని చెప్పారు. తిరుణాలలో ప్రజలు ట్రాఫిక్ కు అంతరాయం కలగకుండా పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. బ్రహ్మోత్సవాలలో ప్రశాంతతకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా వివేక్షించేది లేదని వారు హెచ్చరించారు. వారి వెంట ఎస్సై రాజ్ కుమార్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఎస్సీ వర్గీకరణకు ఆమోదం శుభపరిణామం

## నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి



దర్శి, మేజర్‌న్యూస్: సామాజిక న్యాయం కోసం అను నిత్యం స్వర్గీయ నందమూరి తారక రామారావు కృషి చేసాడని, మొదటి కమిటీ నుండి సుప్రీంకోర్టు తీర్పు వరకు చంద్రబాబు నాయుడు సహకారం మరువలేనిదని దర్శి నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి అన్నారు. శాసనమండలిలో ఎస్సీ వర్గీకరణ ప్రతిపాదనను ప్రవేశపెట్టిన హోంమంత్రి అనితకి అభినందనలు తెలిపారు. ప్రతిపాదనను సభ్యులంతా ఏకగ్రీవంగా ఆమోదించటం శుభపరిణామం అని డాక్టర్ లక్ష్మి అన్నారు. సామాజిక న్యాయం కోసం అనునిత్యం కృషి చేసిన స్వర్గీయ నందమూరి తారకరామారావు స్ఫూర్తి మరోసారి కార్యరూపం దాల్చింద న్నారు. వర్గీకరణకు మొదటి కమిటీ నుండి చివరి సుప్రీం కోర్టు తీర్పు వరకు నారా చంద్రబాబు నాయుడు సహకారం మరువలేనిదని, లోక్ సభ స్పీకర్‌గా స్వర్గీయ బాలయోగి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మహిళా సభాపతిగా ప్రతిభా భారతి, రాష్ట్ర హోమ్ మంత్రిగా అనిత, సిఎస్‌గా కాకి మాధవరావు అవకాశం కల్పించి దళితుల పట్ల తన చిత్తశుద్ధిని చాటింది తెలుగుదేశం పార్టీ అన్నారు. కేఆర్ నారాయణ్ నాటి రాష్ట్రపతి అయ్యేందుకు టీడీపీ, చంద్రబాబుల కృషి ఎంతో ఉందని, రాంనాథ్ కోవిడ్ రాష్ట్రపతి ఎన్నికకు కూడా మద్దతు తెలిపింది టీడీపీ నే నని డాక్టర్ లక్ష్మి అన్నారు.

# మీటర్ రీడర్స్‌కు ఉద్యోగ భద్రత కల్పించాలి

**స్మార్ట్ మీటర్ల బిగింపు నిలిపివేయాలి**

**ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కె.వెంకటేశ్వర్లు డిమాండ్**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో స్మాట్ మీటర్ బిగింపు ప్రారంభం ఐన నేపథ్యంలో మీటర్ రీడర్స్ ఉద్యగ భద్రత సమస్య వచ్చిదని వెంటనే స్మార్ట్ మీటర్లు బిగిపు ప్రక్రియ ఆపివేయాలని గత 15 సంవత్సరాల నుండి మీటర్ రీడర్స్ పనిచేస్తున్న వారికి ఉద్యగ భద్రత కల్పించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏ.పి విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర సమితి పిలుపుమేరకు ఒంగోలులో ఏడు డివిజన్ల పరిధిలోని మీటర్ రీడర్స్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఎలక్ట్రిసిటీ ఎస్.ఇ.కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాలో అధిక సంఖ్యలో మీటర్ రీడర్స్ హాజరయ్యారు. ధర్నాను ఉద్దేశించి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల బిగింపు వలన దాదాపు 15 సంవత్సరాలుగా మీటర్ రీడర్స్‌గా పనిచేస్తున్న కార్మికుల ఉపాధికి గండి పడుతుందన్నారు. ఎన్నికల ముందు నారా లోకేష్ ఎట్టి పరిస్థితుల్లో స్మార్ట్ మీటర్లు బిగించేది లేదని హామీ ఇచ్చి అందుకు భిన్నంగా ఇప్పటికే కార్యాలయాలకు చిన్నచిన్న పరిశ్రమలకు స్మార్ట్ మీటర్లు బిగించి ప్రస్తుతం ఇండ్లకు కూడా బిగించే ప్రయత్నం చేయటం అన్యాయం అన్నారు. పీస్ రేట్ కింద వారికిచ్చే రేటులో కూడా కార్మికుల నుండి కాంట్రాక్టర్లు నిలువు దోపిడీ చేస్తున్నారన్నారు. ఏఐయుటిసి జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న 13 జిల్లా కార్యాలయాలకు అదనంగా 13 కార్యాలయాలు రానున్నందున మీటర్ రీడర్స్‌గా పనిచేస్తున్న కార్మికులను కొత్త కార్యాలయాల్లో నియామకం జరపాలన్నారు. ఇంకా మిగిలిన కార్మికులు ఉంటే ప్రభుత్వ కార్యాలయాలలో వేలాదిగా ఉన్న ఖాళీలలో వారిని భర్తీ చేసి న్యాయం చేయాలన్నారు ధర్నా అనంతరం మీటర్ రీడర్స్ యూనియన్ జిల్లా నాయకత్వం ఎస్ఈకి సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు రత్నరాజు, కార్యదర్శి కుంచాల సిద్ధయ్య ట్రెజరర్ సాజిత్, ఉపాధ్యక్షులు బొప్పరాజు నారాయణ, వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ హుస్సేన్ మాల్యాద్రి, మస్తాన్, శీను, పిచ్చయ్య, రవి, శివ, ప్రసాదు, సిద్ధయ్య, తదితరులు పాల్గొన్నారు.

# క్విస్ విద్యార్థుల ప్రాజెక్ట్‌కు మొదటి బహుమతి





**జేఎన్‌టీయూకే ఫెస్ట్‌లో ప్రదర్శన**

**సర్వే లైన్స్ పై కెమెరాతో కారు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: క్విస్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల ప్రాజెక్టులు జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్నాయి. ఈసీఈ విద్యార్థులు రూపొందించిన సర్వే లైన్స్ పై కెమెరా కార్ ప్రాజెక్టుకు యూనివర్సిటీ లెవెల్‌లో బహుమతి లభించింది. జేఎన్‌టీయూ కాకినాడ లో నిర్వహించిన నేషనల్ లెవెల్ టెక్ ఫెస్ట్‌లో ఈ ప్రాజెక్ట్‌ను ప్రదర్శించగా మొదటి బహుమతి లభించింది. క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ మూడో సంవత్సరం చదువుతున్న నల్లమెల్లి జానకి రామారెడ్డి, బీఎస్ జసవరాజ్, బి.కోటేశ్వరరావు, వైఆర్ ఎల్పీ రాకేశ్‌లు ఈ ప్రాజెక్ట్‌ని తయారు చేశారు. ఈ ప్రాజెక్ట్ మిలటరీ ఆపరేషన్స్, అండర్ కవర్ ఆపరేషన్స్, మైనింగ్ లాంటి వాటిల్లో ఉపయోగించవచ్చని విద్యార్థులు తెలియజేశారు. బహుమతి సాధించిన విద్యార్థులను క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీగాయత్రి అభినందించారు. ప్రాజెక్టులపై క్విస్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టులు ఇంకా చాలానే ఉన్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి.హనుమంతరావు ఈసీఈ హెచ్ వోడీ డాక్టర్ హిమబిందు, ప్రాజెక్ట్ మెంటార్స్ ఉమా మహేశ్వర్, శ్రీకాంత్, కరుణాకర్‌లను అభినందించారు. ఈ ప్రాజెక్ట్‌కి సహకరించిన క్విస్ యాజమాన్యానికి, హెచ్‌వోడీ, ప్రాజెక్ట్ మెంటార్స్‌కి విద్యార్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. అందరి సహకారంతోనే విజయం సాధించామని, ముందు ముందు ఇంకా మరెన్నో ప్రాజెక్టులు చేస్తామని అన్నారు.

# ఏపి గెజిటెడ్ అధికారు సంఘం ముఖ్యసలహాదారునిగా డాక్టర్ అనిల్‌కుమార్

## అభినందనలు తెలిపిన అధ్యక్షులు వినుకొండ రాజారావు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ గెజిటెడ్ అధికారుల సంఘం ముఖ్య సలహాదారుడిగా వైద్య ఆరోగ్యశాఖ అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్‌ని ఎన్నికోవడం జరిగిందని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు తెలియజేశారు. వైద్య ఆరోగ్యశాఖలో సీనియర్ అయిన డాక్టర్ అనిల్ కుమార్ సేవ తత్పర్యతతో విధులు నిర్వహిస్తూ పదవులకు ఆశపడకుండా చురుకైన పాత్ర పోషిస్తూ తనదైన శైలిలో విధులు నిర్వహిస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తూ, మంచి అధికారిగా గుర్తింపు పొందిన అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ అనిల్ కుమార్ సేవలను గెజిటెడ్ అధికారుల సంఘానికి, సంఘ పటిష్టతకు ఎంతో ఉపయోగకరం అన్నారు. వైద్య ఆరోగ్యశాఖలో ఉద్యోగుల సమస్యలపై అవగాహన ఉన్న గొప్ప వ్యక్తి అనిల్ కుమార్‌ని, మన సంఘం ముఖ్య సలహాదారులుగా సంఘం తీర్మానించి ఎన్నిక చేసినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వినుకొండ రాజారావు తెలియజేశారు. ఆయన్ను కలిసిన వారిలో వైద్య ఆరోగ్యశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రత్నావళి, ఏపిజెఎస్ నాయకురాలు టి.మాణిక్యమ్మ తదితరులు పాల్గొన్నారు.